

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## వేమిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

⌘ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు నుండి తిరుపతికి భారీ కాన్వాయ్‌తో ర్యాలీగా వెళ్లి తిరుపతిలోని తాజ్ హోటల్‌లో ఉన్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి భారీ గజమాలతో సత్కరించి, కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పి. రూప్ కుమార్ యాదవ్ తో పాటు తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కలికి శ్రీధర్ రెడ్డి, నిశ్చల్ కుమార్ రెడ్డి , డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వచ్చిన తర్వాత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. మాలాంటి యువకులకు ఒక ఆశా దీపంగా ఉన్నటువంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులుఉండాలని కోరుకుంటున్నానన్నారు. మాలాంటి వారి జీవితాల్లో వెలుగులు నింపేటువంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్పొరేటర్లు దేవరకొండ సుజాత అశోక్, అస్మమైనుద్దీన్, గోగుల నాగరాజు నాయకులు వడ్లమూడి చంద్ర, అల్లంపాటి జనార్దన్ రెడ్డి మైనార్టీ నాయకులు హాజీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాతకు వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినోత్సవం సముద్రాన్ని సైతం ఉర్రూతలూగించింది. ఆయన అభిమానులు ప్రత్యేక సైకత శిల్పం రూపొందించి వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన పది అడుగుల ఎత్తున సైకత శిల్పం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సరికొత్త శిల్పంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చిత్రంతోపాటు, ఆయన పేద ప్రజల కోసం చేసిన సేవా కార్యక్రమాల చిత్రాలను అందులో ప్రతిబింబించారు. వీపీఆర్ విద్య, వీపీఆర్ వైద్యం, దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ల చిత్రాలను ప్రత్యేకంగా పొందుపరిచారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసిన మత్స్యకార సోదరుల ఎంపీ వేమిరెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సేవా కార్యక్రమాలతో ఈ ప్రాంత పునీతమైందన్నారు. మైపాడు బీచ్ అభివృద్ధి దగ్గర నుంచి దేవాలయాల పునరుద్ధరణ వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించారని , అందుకు కృతజ్ఞతగా మత్స్యకార సోదరులందరూ ఎంతో వైభవంగా వీపీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోదూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, 5 మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మత్స్యకార సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిలో స్వచ్ఛంద్ర దివాస్‌లో జిల్లా కలెక్టర్



**బుచ్చి ఏప్రిల్ 19 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని కమీషనర్ బాలకృష్ణా ఆధ్వర్యంలో నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ అధ్యక్షతన స్వచ్ఛంద్ర దివస్ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పాల్గొన్నారు.వ గాంధీ విగ్రహం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కౌన్సిలర్లు,మెప్మా సిబ్బందితో పారిశుద్ధ్య కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. వేస్టు పైన ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆనంద పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులతో మమేకమై వారితో ఫోటోలు దిగారు. ఇళ్ళలో మిగిలిపోయిన ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.అనంతరం ఆయన డంపింగ్‌యార్డును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్‌లో "నారాయణ" విజయభేరి



**నెల్లూరు,ఏప్రిల్19 ప్రభాతవార్త-విద్య** ఎన్‌టిఏ శనివారం విడుదల చేసిన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రథమశ్రేణి ఫలితాలు కైవసం చేసుకుని విజయభేరి మోగించారు. నగరంలోని నారాయణ ఐఐటి అకాడమీ విద్యార్థుల్లో కె.పురుజిత్ 337, ఎం.హేమంత్‌సాయి 815, ఎం.మధుకిరణ్‌రెడ్డి1021 ర్యాంకు, బి.భానుశిష్1216 ర్యాంకు, ఎం.అఖిలేష్1415, జి.సంతోష్2004, ఎం.వెంకట ఆకాష్2091, బి. యశ్వంత్‌బాబి2417, బి.సాయి శ్రీధర్‌రెడ్డి2870, సిహెచ్.శశిజ్ఞాన కౌశిక్‌రెడ్డి2950, కె.లక్షిత3426, నరసింహాతేజ3651, వెంకటభరత్‌కుమార్‌రెడ్డి4857, సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతు పరీక్షల ఏదైనా తమ విద్యార్థులు అగ్రస్థానంలో ముందు వరుసలో నిలువటం సంతోషంగా ఉందన్నారు. జాతీయస్థాయి ఫలితాల్లో 1,9,12, 13,19,20,21,22,24,25 వంటి అత్యుత్తమ ర్యాంకులు తమ విద్యార్థులు సాధించడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఇప్పటి వరకు అందిన ఫలితాల్లో 1000లోపు 18మంది, 5000వేలలోపు 73మంది, 10వేల లోపు 118మంది ప్రతిభ కనపరిచారన్నారు. ఇంతటి విజయాలు సాధించేందుకు కృషిచేసిన విద్యార్థులకు ,అధ్యాపకులకు, సాంకేతిక శిక్షకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తమ విదా ్యసంస్థల్లో నిర్వహించే మైక్రోషెడ్యూల్, నిరంతర పర్యవేక్షణ, ఉత్తమ అధ్యాపకబృందం తదితర అంశాలు విజయాల సాధనలో కీలక బూమిష పోషించాయన్నారు. ఈ కార్యక్రమంలో డీన్స్, కోర్‌డీన్స్, ఏజీఎంలు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సుజల సురక్షిత తాగునీటి పథకాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త-వైద్యం** గత వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని తిరిగి వాటిని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక 48వ డివిజన్ పరిధిలోని పాత మున్సిపాల్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ సుజల సురక్షిత తాగునీటి పథకాన్ని మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 లో సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిరుపేదల కోసం ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని ప్రవేశపెట్టి కేవలం రూ.2 లకే 20 లీటర్ల సురక్షిత తాగునీరును అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి రక్షిత తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. కేవలం మా మీద కోపంతో గత వైసీపీ ప్రభుత్వం వాటిని నిర్వీ్యం చేసిందని, ప్రజా దనాన్ని దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. ప్లాంట్ల ఏర్పాటు కోసం రెండ కోట్ల 75 లక్షల ఖర్చు చేసి మూడు మదర్ ప్లాంట్లు 60 చిన్న ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, 15 వేల కుటుంబాలకు రెండు రూపాయలకే 20 లీటర్ల సురక్షిత తాగునీరు అందిస్తున్నామన్నారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజలపైమోయలేని భారాన్ని మోపిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపార అనుభవంతో తిరిగి వాటిని గాడిలో పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగం లో ఎంపి వేమిరెడ్డి జన్మదిన వేడుకలు



**సంగం ఏప్రిల్ 19 ప్రభాతవార్త** సంగం సొసైటీ కార్యాయలంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను తెలుగుదేశం నాయకులు ఘనంగా నిర్వహించారు. కేకున్ కట్ చేసి వేమిరెడ్డిరెడ్డి సేవలను కొనియాడారు. దాతృత్వానికి నిర్వచనమని,ఎంతో మందికి దాహం తీర్చిన మహోన్నత వ్యక్తి అని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు గుండ్ల పల్లి శ్రీనివాస్‌యాదవ్, కర్నాటి రవీంద్రరెడ్డి,నీటి సంఘం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి,సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి, ఉక్కాల శ్రీనివాసులు, పగడాల రఘురామయ్య, శ్రీనివాస్ చౌదరి, మాగం గిరి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం : మంత్రి నారాయణ





**నెల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త-వైద్యం** వచ్చే అక్టోబర్ నాటికి ఆంధ్రప్రదేశ్‌ను చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం ర్యాలీ ముగింపు సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ ప్రతిజ్ఞ చేయించారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్ జరుపుకుంటున్నామన్నారు. నెలకో థీమ్‌తో ముందుకెళ్తున్నామన్నారు. దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు నాయుడి లక్ష్యమన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా నిర్వహించేలా కార్యక్రమం డిజైన్ చేశారన్నారు. స్వచ్ఛమైన ఆలోచనలు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛ మైన ఇల్లు ఉంటే అంతా స్వచ్ఛంగా ఉంటుందన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ దివస్ నిర్వహిస్తున్నామ న్నారు. గత ప్రభుత్వంలో ఎక్కడి పడితే అక్కడ చెత్త దర్శనమిచ్చేదన్నారు. ఆ ప్రభుత్వం కూడా చెత్త ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందన్నారు. చెత్తపన్నుపై పెట్టి శ్రద్ధ పారిశుధ్యంపై జగన్ సర్కార్ పెట్టలేదన్నారు. మున్సిపాలిటీ నిధులను కూడా దిర మళ్లీంచారని విమర్శించారు. పన్నుల ద్వారా వచ్చే మొత్తాన్ని మున్సిపాలిటీల అభివృద్ధికే వెచ్చించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. 123 మున్సిపాలిటీల్లో స్వచ్ఛంధ్ర వైపు దూసుకెళ్తున్నాయన్నారు. గత ప్రభుత్వం పది లక్షల అప్పుతో పాటు, 85 లక్షల టన్నుల చెత్త వదిలి వెళ్లిందన్నారు.

## విపిఆర్ పై ఉప్పొంగిన అభిమానం

⌘ జాతరగా మెగా రక్తదాన శిబిరం
⌘ ఒకేరోజు 1260 యూనిట్ల బ్లడ్ సేకరణతో జిల్లా చరిత్రలో ఇదో మైలురాయి
⌘ ఉప్పొంగిన అభిమానం.. తరలివచ్చిన అభిమానగణం



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** నెల్లూరు ముద్దుబిడ్డ, పేద ప్రజల ఆరాధ్య దైవం, సేవామూర్తి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినోత్సవం జిల్లా వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా రక్తదానం దిగ్విజయంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత విపిఆర్ కోసం రక్తదానం చేసేందుకు పోటీ పడ్డారు. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గం నుంచి భారీస్థాయిలో నాయకులు, కార్యకర్తలు, యువకులు రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాలుపంచుకున్నారు. అభిమాన నాయకుడి పుట్టిన రోజు చిరకాలం గుర్తుండిపోయేలా చేశారు.

**ఒకే రోజు 1260 యూనిట్ల రక్తం సేకరణ** ఈ రక్తదాన శిబిరంలో ప్రముఖ రెడ్‌క్రాస్ సొసైటీ, ప్రభుత్వ సర్వజనాసుపత్రి, నోవా బ్లడ్ బ్యాంక్, నారాయణ హాస్పిటల్స్ ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఎంపీ వేమిరెడ్డిపై ఉన్న అభిమానంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువత.. మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. దాదాపు ఒకరోజే 1260 యూనిట్ల రక్తం సేకరించారు. జిల్లాలో ఇదో రికార్డు. గత రికార్డులను బద్దలు చేస్తూ ఒక జాతరను తలపిస్తూ ఈ మెగా రక్తదానం శిబిరం జరిగింది.

**రక్తదానానికి క్యూ కట్టిన నేతలు** ఎంపీ వేమిరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా యువతే కాదు.. నేతలు కూడా రక్తదానం చేసేందుకు క్యూ కట్టారు. టీడీపీ ముఖ్య నాయకులు దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, వీరేంద్ర నాయుడు, గుడి హరిరెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడుతో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ వాకాటి విజయ్‌కుమార్ రెడ్డి స్వయంగా రక్తదాన శిబిరంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసినవారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు.

**పక్కా ఏర్పాట్లు..** సాధారణంగా ఎండాకాలంలో బ్లడ్ క్యాంపులు నిర్వహించడం తక్కువ. అలాంటి నేపథ్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా నిర్వహించిన బ్లడ్ క్యాంపుకు భారీగా యువత నేతలు తరలివచ్చారు. అందుకు తగ్గట్టుగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూర్చారు. ఫైర్ ఇంజన్ మెడికల్ క్యాంపు, డాక్టర్లు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఎక్కడ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుని పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**వెల్లువెత్తిన ప్రజా చైతన్యం** ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజా చైతన్యం వెల్లువెత్తింది. ఆయన జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారన్న సమాచారం తెలియడంతో అనేక ప్రాంతాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చారు. వేలాదిమంది కన్వెన్షన్ సెంటర్‌కు తరలిరావడంతో జాతరను తలపించింది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వేమిరెడ్డి లాంటి వ్యక్తి జిల్లాలో ఉండటం అదృష్టమని, అలాంటి వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయన మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలని, ఆయన సేవలు మరింత కాలం కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఇంత భారీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలను అందించిన ప్రతి ఒక్కరికీ విపిఆర్ అభిమానులు, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వేమిరెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

## గత ప్రభుత్వానిది చెత్త పాలన





**నెల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త-వైద్యం** స్వచ్ఛమైన మనసుతో స్వచ్ఛమైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఐదేళ్లపాటు గత ప్రభుత్వం చెత్త పన్నుతో పాటు చెత్త పాలన అందించిందని ఆరోపించారు. 10 లక్షల అప్పుల పాలు, 85 లక్షల టన్నుల చెత్తను రాష్ట్రానికి మిగిల్చి వెళ్లారని దుయ్యబట్టారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి నారాయణ ఆధ్వర్యంలో దాదాపు 5000 మంది విద్యార్థినీ, విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలతో నెల్లూరు నగరంలోని వీఆర్‌సీ సెంటర్ నుండి నర్తకి సెంటర్ వరకు భారీ స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. ఈ వేస్ట్ దహనం కాదు నిర్వహణ కావాలి, ప్లాస్టిక్ వాడకం తగ్గించండి, ఈ వేస్ట్ మిగతా చెత్తతో కలపవద్దు, వాతావరణ కాలుష్యాన్ని అరికట్టండి, ప్రకృతిని రక్షించండి, వంటి నినాదాలతో విద్యార్థులు కదం తొక్కారు. వేలాది హాజైన విద్యార్థులు, ఇతరులతో మంత్రి నారాయణ స్వచ్ఛ తా ప్రతిజ్ఞ చేయించారు. నెల్లూరు నగర పాలక సంస్థకు కేటాయించిన రోడ్లను శుభ్రం చేసే యంత్రాలను మంత్రి ప్రారంభించారు.

## జెఇఇ మెయిన్స్‌లో సత్తా చాటిన విశ్వసాయి విద్యార్థులు



**నెల్లూరు,ఏప్రిల్19 ప్రభాతవార్త-విద్య** ఎన్‌టిఏ శనివారం విడుదల చేసిన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లో గల విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. పి.రామ్‌రుత్విక్ జాతీయస్థాయిలో 208 రా ్యంకు, ఎం.శ్రావన్‌కుమార్‌రెడ్డి356వ ర్యాంకు, సాధించి సత్తా చాటారు.ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జాతీయస్థాయిలో జరిగిన ఈ పరీక్షల్లో తమ విద్యార్థులు 57మంది ఎంపిక అవ్వటం గర్వకారణమన్నారు. అలాగే 9 మందికి 90కి పైగా పర్సంటైల్స్ రావటం జరిగిందన్నారు. ప్రస్తుతం ర్యాంకులు సాధించిన విద్యార్థులు త్వరలో జరుగనున్న జెఇఇ అడ్వాన్స్ పరీక్షల్లో కూడా సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఇంతటి విజయాలు సాదించేందుకు కృషిచేసిన అందరికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కృష్ణమోహన్, సీనియర్ ప్రిని ్సపాల్, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమైన అవయవం కాలేయం



**నెల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త-వైద్యం** శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం కాలేయమని అలాంటి ముఖ్యమైన కాలేయాన్ని కాపాడుకుని జీవితాన్ని రక్షించుకోవాలని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి సూచించారు. ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా శనివారం మెడికవర్ హాస్పిటల్ లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాలేయం మనిషి శరీరంలో అత్యంత కీలకమైన అవయవాలలో ఒకటని, ఊపిరితిత్తుల కింద కుడి వపున ఉన్న అవయవం శరీరంలోని అనేక ముఖ్యమన పనుల్లో భాగస్వామ్యం అవుతుందని తెలియజేశారు. కాలేయం బైలు అనే పిత్తరసాన్ని ఉత్పత్తి చేసే జీర్ణక్రియకు సహాయపడుతుందని అన్నారు. ఇది రక్తం గడ్డ కట్టే ప్రొటీన్లను తయారు చేస్తుందని, శరీరంలోని టాక్సిన్లను విసర్జించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మారిపోతున్న ఆహారపు అలవాట్లు, మద్యం సేవనంతో కాలేయంపై తీవ్రమైన ప్రభావం పడుతుందని అన్నారు. హెపటైటిస్ వంటి వైరల్ ఇన్ఫెక్షన్, విష పదార్థాల వాడకం వల్ల ఎక్యూట్ లివర్ డ్యామేజ్ వస్తే మద్యం, ప్యాటీ లివర్ డిసీజ్ వంటివి క్రానిక్ లివర్ డ్యామేజ్‌కు దారి తీస్తున్నాయని, ఇది నాలుగు దశలలో ప్రగతి చెంది చివరకు కాలేయ వైఫల్యానికి దారి తీసునందన్నారు. ఆసందర్భంలో కాలేయ మార్పిడి తప్పనిసరి అవుతుందన్నారు. 70 వరకు కాలేయం దెబ్బతిన్న తర్వాతే లక్షణాలు బయటపడటం ఆందోళనకర విషయమని పేర్కొన్నారు. పసరికల్లు, కాళ్లలో వాపు, మతిమరుపు వంటివి సంభవిస్తాయన్నారు.

## జగన్ పాలనలో జనం విలవిల

⌘ సోమిరెడ్డి విమర్శలు



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** గడిచిన ఐదు సంవత్సరాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ప్రజలు విలవిలలాడిపోయారని మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. తోటపల్లిగూడూరు, మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా ఆ గ్రామంలోని గిరిజన కాలనీలలో ఆయన మహిళలకు చీరలు , పిల్లలకు చాకెట్లు, నోటు పుస్తకాలు పెన్సిళ్లు పెన్నులు ఇచ్చి అనంతరం గిరిజన పిల్లల మధ్యలో కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రజా సేవ చేయలేదని రాజ్యాధికారం దర్పం ప్రదర్శించి ప్రజలను తీవ్రంగా వంచించిహింసించాడని సోమిరెడ్డి గుర్తు చేశారు. అయితే చంద్రబాబునాయుడు ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తిగా రాజకీయాలలో ఎదిగారని ఆయన స్ఫూర్తితోనే మేము రాజకీయ నాయకులుగా ప్రజలలో మన్ననలు పొందగలుగుతున్నామని తెలిపారు. తాను ఎన్టీ రామారావు పార్టీ పెట్టిన నాటి నుండి ఆయనతోనే నడిచి ఆయన దగ్గర రాజకీయంగా ఎన్నో నేర్చుకున్నామని, అలాంటి మహోన్నత వ్యక్తి దగ్గర పని చేసే అదృష్టం తనకు కలిగిందని ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఆయన తర్వాత చంద్రబాబునాయుడు నాయకత్వంలో పని చేస్తున్నప్పుడు ఎన్నో కొత్త విషయాలు సమాజంలో ప్రజలకు ఏది చేస్తే ప్రజలు సంతోషంగా సుఖంగా జీవిస్తారన్న విషయాలపై అనునిత్యం ఏదో ఒక కొత్త పథకం తెస్తూ ప్రజలకు ఏమి చేస్తే బాగుంటుందని అనే ఆలోచనతో ముందుకు వెళ్లే నాయకుడు చంద్రబాబు అలాంటి వ్యక్తి దగ్గర ఇంకా ఎన్నో విషయాలు నేర్చుకునే అవకాశం నాకు దక్కినందుకు గర్వపడుతున్నానని అన్నారు. ఆయన తర్వాత ఎన్టీ రామారావు మనువడు చంద్రబాబు కుమారుడు నారా లోకేష్‌తో కలిసి పని చేయడం ఇంకా గర్వంగా ఉందని, యువ నాయకుడు మాకంటే ముందు చూపుతో ఆలోచించే వ్యక్తి ప్రజలకు దీర్ఘకాలికంగా ఏ అవసరాలు ఉంటాయో గుర్తించి ఇప్పటి నుంచే ప్రణాళిక రూపొందించగల సమర్థ నాయకుడు నారా లోకేష్ అని అలాంటి వ్యక్తితో కలిసి పని చేయడం ఇంకా స్ఫూర్తిదాయకంగా భావిస్తున్నాని ఆయన కొనియాడారు. మూడు తరాలతో రాజకీయంగా నిలబడి పేద ప్రజల మన్ననను పొంది ఇంకా ప్రజలకు సేవ చేసే అదృష్టం తనకు కలిగిందని సోమిరెడ్డి చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే గడిచిన ఐదు సంవత్సరాలోలపేద ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరం లేని పథకాలు కనీసం అవసరాలు తీర్చకోలేక ఐదు సంవత్సరాలు ప్రజలు నరకయాతన అనుభవించారని అలాంటి నాయకులు సమాజానికి పనికిరారని ఆయన విమర్శించారు.తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పొదలకూరు మండలంలో మైనింగ్ మాఫియా విరాసిల్లుతుందని తమ వద్దకు కొంత మంది గిరిజనులు వచ్చి వాపోయారు. అది చూసి ఆ క్వారీని పరిశీలిద్దామని అక్కడికి వెళ్తే అక్కడ వాతావరణం చూసి అక్కడే నిరాహార దీక్ష చేయాలని అనిపించిందని ఆయన గుర్తు చేశారు. అయితే నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో తనపై హిజ్రాలను కూడా ప్రయోగించి దాడి చేయించాలని చూసిన ఘనత అప్పటి వైసీపీ సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి దేనని ఆయన గుర్తు చేశారు. అయినా అదరక మెదరక గిరిజనుల ప్రక్షాన నిలమడి ఆ క్వారీని మూయించే వరకు నిద్ర పోలేదని ఆయన గుర్తు చేశారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి లేకపోతే ఆయనను తిట్టకపోతే కనిపించకపోతే తనకు నిద్ర పట్టడం లేదని ఆయన ఎక్కడున్నా వచ్చి ప్రెస్‌మిట్ లు పెట్టి తనను తిడితే కొద్ది మనశాంతిగా ఉంటానని కాకాణిపై సెటైర్లు వేశారు. ఏదీ ఏమైనా దుష్ట పాలనకు చెరమీతం పాడి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలకు న్యాయం చేసి వారికి అండగా నిలబడే నాయకులను ఎన్నుకున్న ప్రజలకు మేము మా పార్టీ ఎప్పటికి రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ప్రజలుగా మీ ఆశీర్వాదం మాకు ఉంటే ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలు మీకు అందించి మీకు తోడుగా నిలబడి నీకోసం బ్రతకడమే లక్ష్యంగా పని చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో భూమి సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, గంగాధర్ రాజా, సుమన్ , అవినాష్ తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఈకేవైసీని ఈ నెలాఖరులోగా నూరుశాతం పూర్తిచేసేలా ఎండీయూ వాహన డ్రైవర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ నిర్మలా నందబాబా అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో కోవూరు మండలంలోని డీలర్లు, ఎండీయూ వాహన డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలానికి సంబంధించి ఈకేవైసీ కార్యక్రమం మరింత వేగవంతం కవాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల 1వ తేదిన రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా చేపట్టాలన్నారు. కొంతమంది ఎండీయూ వాహన డ్రైవర్లు కార్డుదారులను ఇబ్బందులు పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారు తమ తీరు మార్చుకోకపోతే అటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డిప్యూటీ తహసీల్దార్ నాజర్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలి



**కోవూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజనల్ పంచాయతీ అధికారి డాక్టర్ పుత్తా రమణయ్య మాట్లాడుతూ ఇంట్లో చెడిపోయిన ఎలక్ట్రానిక్ వ్యర్థ పరికరాలను ఉంచుకోవడం వలన వారికే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి వ్యర్థ పరికరాలను శాస్త్రీయ పద్ధతిలో ఏ విధంగా డిస్పోజ్ చేయాలనే అంశంపై గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఉపయోగంలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలు ఎక్కువ కాలం ఉంటే అందులో నుంచి కొన్ని వాయువులు వెలువడి మానవులకు ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. ఇటువంటి ఉపయోగం లేని వర్థాల తొలగింపు వలన ఇటు పర్యావరణానికి, అటు ప్రజా ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి హజరత్‌బాబు, పొదుపు గ్రూపు మహిళలు, అంగన్‌వాడీ, వైద్య ఆరోగ్య శాఖ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో గ్రామస్తుల నుంచి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు.

## వేమిరెడ్డిని సత్కరించిన టీడీపీ నేతలు



**కోవూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కోవూరు మండలం ఇనమడుగు , వేగూరు ప్రాంతాలకు చెందిన పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొని తిరుమలలోని వేమిరెడ్డి నివాసంలో శాలువా, పుష్పగుచ్ఛంతో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కె. శ్రీనివాసులు, సీహెచ్ పెంచలయ్య, టి. పురుషోత్తమ్, వై. శ్రీనివాసులు, వి. చంద్ర, మురళి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య




**కోవూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో మంచి శిక్షణ పొందిన అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన బోధన ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో శనివారం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలను ఉపయోగించుకోవాలని కోరుతూ తల్లిదండ్రులకు ఈ విషయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధనతో పాటు విద్యార్థులు విద్యకు సంబంధించిన అన్నింటిని ప్రభుత్వమే ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. దీనికి తోడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నారని, ఇటువంటి మంచి అవకాశాలున్న పాఠశాలల్లో తమ బిడ్డలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఈ-వ్యర్థాల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు



**కోవూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** తమ ఇంటిలో పాడైపోయిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల వలన గ్రామస్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితి వస్తుందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. కోవూరు పంచాయతీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కోవూరు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా పాడైపోయి ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను తమ ఇంట్లో ఉంచుకోవడం వలన వారికి అనేక ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు అటువంటి వ్యర్థాలను ఉంచకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రజల నుంచి ఈ-వ్యర్థాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, పొదుపు మహిళలు, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు వీపీఆర్ చేస్తున్న సేవలు ఎనలేనివి



**కోవూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజకీయాల్లోకి రాకమునుపే తమ సొంత నిధులతో పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేసి మంచిపేరు తెచ్చుకున్నారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో శనివారం ప్రభాకర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలను చేపడుతూ మరోవైపు పార్లమెంట్ సభ్యునిగా జిల్లాకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులు తెస్తున్నారన్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో రామాయపట్నం పోర్టు వద్ద దాదాపు 80 వేల కోట్లు విలువ చేసే బీపీసీఎల్ ప్రాజెక్టు తీసుకురావడంలో వేమిరెడ్డి కీలకపాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నుంచి కోవూరు మండలానికి చేనేత క్లస్టర్ తీసుకువచ్చారన్నారు. రానున్న రోజుల్లో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని, ఇటువంటి వ్యక్తికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వేమిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి, విజయ్‌కుమార్, మురళీకృష్ణారెడ్డి, గోపాల్, నరసింహ, అశోక్, శ్రీనివాసులు, శివకుమార్, ఖలీల్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## ఎలక్ట్రానిక్ పరికరాలు శుభ్రం చేసిన ట్రైనీ డీఎస్పీ



**కోవూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కోవూరులోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని ట్రైనీ డీఎస్పీ శివప్రియ ఎలక్ట్రానిక్ వస్తువుల క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన చేసుకుని పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

## మనసున్న మారాజు వేమిరెడ్డి



**బుచ్చి ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మనస్సున్న మారాజు, దాతృత్వానికి నిర్వచనం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిఅని తెలుగు దేశం నాయకులు విజంం రామానాయుడు ప్రశంసి ంచారు. ఎంపి వేమిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాం క్షలు తెలియజేశారు. అలాగే దొడ్ల కోదండరామిరెడ్డి ,తాళ్ళ నరసింహస్వామి, వల్లూరు శ్రీని వాసులు, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, పలువురు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్దతిలో నిర్మూలించాలి



**కావలి, ఏప్రిల్19 ప్రభాతవార్త :** ఎలక్ట్రానిక్ వ్యర్థాల స్టాల్‌కు అందించి శాస్త్రీయ పద్దతిలో వాటిని నిర్మూలించాలని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్ కుమార్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛా ంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా కావలి మున్సిపల్ కార్యాలయ ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించారు. కావలి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఈ ర్యాలీకి కమీషనర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలకు సంబంధించి సరైన నిర్వహణ, నియంత్రణ కలిగి ఉండాలన్న ఆదేశాలమేరకు ఈ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కావలి పట్టణ ఉదయగిరి బ్రిడ్జిసెంటర్‌లో మానవహారం నిర్వహించారు. కమీషనర్ శ్రావణ్‌కుమార్ ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక



**కోవూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరులోని జిల్లా పరిషత్ క్రీడా ప్రాంగణం నందు శనివారం సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా షూటింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి భీమతాటి వెంకటరమణయ్య మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన నెల్లూరు జిల్లా క్రీడాకారుల జట్టు మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26,27 తేదీల్లో అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వర్లు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్వతరెడ్డి జనార్ధన్‌రెడ్డి, సంక్షేమా ధికారి నాగరాజు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మంచి ఫలితాలు



**కోవూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కోవూరులోని టీఎన్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వృత్తి విద్యాధికారి మధుబాబు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా విలువలతో కూడిన బోధన అందించడం జరిగిందన్నారు. ప్రదానంగా ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీల్లో నూరుశాతం ఫలితాలు సాధించారని, ఇందుకు అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. తమ కళాశాల సగటు ఉత్తీర్ణత 80 శాతం అని, క్రమశిక్షణతో కూడిన బోధన వలన ఇది సాధ్యమైందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో తమ బిడ్డలను చేర్పించి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం సీనియర్ ఇంటర్‌లో వెయ్యికి 900 మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులను జూనియర్ ఇంటర్‌లో 470కి 400 మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీసీ విభాగంలో 933 మార్కులు సాధించిన రహమతున్నిసా, బైపీసీలో 972 మార్కులు సాధించిన సమీమ్‌లకు ప్రిన్సిపాల్ తమ సొంత నిధులతో 5 వేలు రూపాయలు అందజేశారు. ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈ నెల 24వ తేది నుంచి రెమిడియల్ క్లాసులు నిర్వహిస్తామని, వీటిని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌ఏ సికింధర్ పలు విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంసీ రాజ్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ




**కోవూరు, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో చైత్రమాస శనివారం పర్వదినం సందర్భంగా ప్రాత: కాల మునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజల ను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమం కన్ను లపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి , భక్తులు ఉన్నారు.

## జెఇఇ మెయిన్స్‌లో మెరిసిన ఓవెల్ విద్యార్థులు



**నెల్లూరు,ఏప్రిల్19 ప్రభాతవార్త-విద్య :** శనివారం విడుదలైన జాతీయస్థాయి జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో నగరంలోని స్థానిక మాగుంట లే అవుట్‌లో గల ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి జయకేతనం ఎగురవేశారు. ఎం. వెంకటసుధాహేమంత్ 99.43, ఇ.కృష్ణవంశీ98.52, వైవి.చరణ్‌తేజ98.61, ఎస్.డిఅప్జల్ షరీఫ్98.26, వి.బాలహర్షిత 98.02, ఎ.దుర్గా హనుమత్ ప్రసాద్ 97.43, ఆర్,యశ్వంత్94.81,బి.అవినాష్94.20, సిహెచ్.యశ్విత 93.22, ఎ.సాయిదుర్గా చరణ్91.57, ఎం.మోహనప్రియ91.57, పఠాన్‌లుక్‌మాన్ 91.39, ఎస్‌కే.కాసిఫ్ 89.96, చిన్మయి 87.51, పి.రెడ్డి రుష్మిత86,96, కె.సౌమ్యప్రియ86.05, ఆర్.రేవంత్ 85.82, బి.సుచరి త్‌కుమార్ 84.47, కె.లక్ష్మీమోహన 82.33, బి.బాలసుబ్రమణ్యం 67.94 పర్సంటైల్స్‌తో సత్తా చాటారు.ఈ సందర్భగా స్థానిక కళాశాలలో ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.వేణు ఈ సందర్భంగా మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయి జెఇఇ మెయిన్స్‌లో సత్తా చాటటం సంతోషంగా ఉందన్నారు. ఏ పరీక్షల్లో అయినా తమ విద్యార్థులు ప్రథమంగా నిలువటం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. ఇంతటి విజయాలు సాదించేందుకు కృషిచసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్దులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిఈఓ ఆర్.ప్రమీల, జిఎం ఎం. మహదేవన్, ఈడి బాలు, డిజిఎమ్, టీమ్ లీడర్స్ సుధీర్, ఎజిఎం గంగాధర్, ఎ ఎం.విద్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా 2025 - 26 ఆర్థిక సంవత్సరం కొరకు ఉద్యానవన రైతుల గుర్తింపు, మొక్కలు నాటే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని డ్వామా కార్యాలయం లోని పీ డీ ఛాంబర్ వద్ద వ్యవసాయ, ఉద్యానవన, సూక్ష్మ నీటిపారుదల ఐ టీ డీ యే విభాగాల సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ యంఐపీ పీడీ జిల్లా ఉద్యానవన అధికారి, ఏ పీ ఓ ఉద్యానవన, ఐ టీ డీ ఏ, ఏ డీ వ్యవసాయం నెల్లూరు, డ్వామా యొక్క ఎ పీ డీ లు, ఉదయగిరి, కలువాయి, కావలి, సంగం, పొదలకూరు మండలాల ఉద్యానవన అధికా రులు, ప్లాంటేషన్ సూపర్‌వైజర్, డ్వామా మరియు రాపూర్, సైదాపురం, చేజర్ల, కలువాయి ఎ పీ ఓ లు పాల్గొన్నారు.

## విద్యార్ధులు గొప్ప క్రీడాకారులుగా ఎదగాలి



**కావలి, ఏప్రిల్19 ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని, విద్యార్థులు గొప్పగా క్రీడాకారులుగా ఎదగాలని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, జవహర్‌భారతి కళాశాల పూర్వవిద్యార్థి డాక్టర్ నూకసాని బాలాజి కోరారు. కావలి జవహర్‌భారతి డిగ్రీ కళాశాల క్రీడాదినోత్సవం వేడుకలు శనివారం కళాశాల శంకరన్‌హాల్‌లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. విశ్వోదయ, జవహర్‌భారతి ఆశయాలను, ఆదర్శాలను అందిపుచ్చుకుని జీవితంలో ఈ కళాశాల గురువులు నేర్పిన ఆ గొప్ప లక్షణాలను అన్వయించుకుని జీవితంలో ఎదిగానని ఆయన తెలిపారు. జీవనయానం సాగిస్తున్నానని విద్యార్థులకు తెలిపారు. క్రీడా విద్యార్థులు ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాలను ఉపయోగించుకుని గొప్పగొప్ప క్రీడాకారులుగా తయారు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు కో-కర్రిక్యూలర్ ఆక్టివిటీస్, ఆటలపోటీలయందు పాల్గొనే విధంగా జవహర్‌భారతి కళాశాల తమ విద్యార్థులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అద్యక్షత వహించిన కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. జవహర్‌భారతిలోని విద్యార్థి జాతీయస్థాయి క్రీడాకారుడుగా రాణించడానికి కావాల్సిన అన్ని సదుపాయాలు, వసతులు, ప్రోత్సాహక వాతావరణం కళాశాలలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యంనాయుడు, కళాశాల స్వయం ఉపాధికోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి, ఫిజికల్ పి.డి డాక్టర్ పి.ప్రసాదరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

## ట్రాన్స్‌కో సీఎండీగా సంతోషరావు కొనసాగాలి

### కావలి కలుగోళశాంభవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కావలి, ఏప్రిల్19 ప్రభాతవార్త** ఏ.పి ట్రాన్స్‌కో సీఎండీ సంతోష్‌రావు మరో 2 సంవత్సరాలపాటు ఇక్కడే సీఎండీగా కొనసాగాలని కావలి కలుగోళ శాంభవి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర రైతుసంఘం నాయకుడు రామిరెడ్డి కృష్ణారెడ్డి ఈ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సీఎండీగా సంతోషరావు 2 సంవత్సరాలపాటు అన్ని వర్గాలవారి మన్నలను పొందారన్నారు. అలాంటి వ్యక్తిని మరో 2 సంవత్సరాలు ఏ.పి ట్రాన్స్‌కో సీఎండీగా కొనసాగిస్తే రైతులకు, ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. సీఎండీ దృష్టికి ఏ సమస్య తీసుకువెళ్లినా వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి సమస్యలను పరిష్కరిస్తున్న మంచి అధికారి అని తెలిపారు. ఆయనను మరో 2 యేళ్లు ఇక్కడే సీఎండీగా కొనసాగించాలని కావలి గ్రామదేవత శ్రీ కలుగోళశాంభవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు రామిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు.

## డీ ఆర్ డీ ఏ లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా జిల్లా, డి ఆర్ డి ఏ కార్యాలయం ప్రాంగణంలో ఉదయం డీ ఆర్ డీ ఏ పీడీ నాగరాజు కుమారి కార్యాలయం, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయడం జరిగినది. కార్యక్రమంలో నెల్లూరు నగరంతోపాటు చుట్టుపక్క ప్రాంతంలో లభ్యమయ్యే ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలైన టీవీ ఫ్రిడ్జ్ కంప్యూటర్ ల్యాప్టాప్ చార్జర్ సెల్ ఫోను ప్రింటర్లు కూలర్లు వాటర్ హీటర్లు బల్బులు స్కానర్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పర్యావరణ హితముగా శాస్త్రీయ పద్ధతులు నిర్వీర్యం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీ లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్తు కార్యాలయం ప్రాంగణంలో ఉదయం జడ్పీ సీఈవో విద్యా రమ, ఆర్ డబ్ల్యూ యస్ యస్ ఈ బి. వెంకటరమణ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరంతో పాటు చుట్టుపక్క ప్రాంతంలో లభ్యమయ్యే ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలైన టీవీ ఫ్రిడ్జ్ కంప్యూటర్ ల్యాప్టాప్ చార్జర్ సెల్ ఫోను ప్రింటర్లు కూలర్లు వాటర్ హీటర్లు బల్బులు స్కానర్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పర్యావరణ హితముగా శాస్త్రీయ పద్ధతులు నిర్వీర్యం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో లక్కాకుల పెంచలయ్య వి కొండయ్య ఎన్వి రవికుమార్, యస్. కె. ముజీబ్, కే భీమ్ రెడ్డి జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా జిల్లా, కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ఉదయభాస్కరరావు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తమ సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అనం తరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు.

## సేవా కార్యక్రమాలకు మారుపేరు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు, పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు, ధార్మిక కార్యక్రమా లకు మారుపేరు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పదిమందికి మేలు చేసే వ్యక్తి అని కొనియాడారు. ముఖ్యంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి బుజబుజ నెల్లూరు, కనుపర్తిపాడు ఫ్లైఓవర్లు మంజూరు విషయంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాకు అందించిన సహకారం మరువలేనిది అని తెలిపారు. అతిత్వరలోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందించబోతున్నారన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పది కాలాలపాటు చల్లగా ఉండాలని ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేసేందుకు విపిఆర్‌కి ఆ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానీ తెలిపారు

## పంచాయతీ ఆధ్వర్యంలో ఈ వేస్ట్ సేకరణ కార్యక్రమం



**వింజమూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ ఈవో శివకుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి తహశీల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం సచివాలయాలు తిరిగి అక్కడున్న పాడైపోయిన చెడిపోయి ఉన్న ఎలక్ట్రిక్ సమాగ్రిని సుమారు 20 కేజీల వరకు పోగుచేసుకుని వచ్చారు. ఇక్కడ పోగుచేసిన ఈ మెటీరియల్ మొత్తం ఉన్నతాధికారుల ఆదేశం మేరకు తరలిస్తామని శివకుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉంటూ వేస్ట్ ఎలక్ట్రిక్ మెటీరియల్‌లను రీసైక్లింగ్ సెంటర్‌కు తరలించి వాతావరణ కాలుష్యం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎలక్ట్రిక్ వస్తువులతో ఉన్న రసాయనికాలు గాలిలో కలిసి వాతావరణం కలుషితమై అనారోగ్యాలు కలిగే అవకాశం ఉంటుందన్నారు. అందుచేత ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తుందని తెలిపారు. ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి, కార్యాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్, జి.శ్రీనివాసులు, కంప్యూటర్ ఆపరేటర్ చంద్ర, ఇతర సిబ్బంది జడ్పీటీసీ సభ్యులు గణపంబాలకృష్ణారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు డేగ మధు యాదవ్, జనసేన మండల అధ్యక్షులు బం డారు సత్యనారాయణ, వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ, ఐదు సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

